క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని, క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని సూచించారు. బుధవారం మండల స్థాయి పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

- అట్టహాసంగా సీఎం కప్ ఆటల పోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు


మందమర్రిరూరల్: కబడ్డీ ఆడుతున్న బాలికలు

మందమర్రిరూరల్: మందమర్రి మండల కేంద్రంలోని సింగరేణి హైస్కూల్ మైదానంలో మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు బుధవారం అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేకాధికారిణి అనిత హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడా పోటీల వల్ల ఇతర ప్రాంతాల క్రీడాకారులతో పరిచయాలు పెరిగి మానసికోల్లాసం, శరీర ధారుఢ్యం కలుగుతుందన్నారు. పోటీల్లో గెలుపోటములు సాధ్యమని, గెలిచిన వారు జిల్లా స్థాయి పోటీల్లో సత్తాచాటి మండలానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వివిధ పోటీల్లో మండలం నుంచి సుమారు 400మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంఈవో శ్రీనివాస్, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్నారం: స్థానిక జెడ్పీహెచ్ఎస్ జన్నారం బాలుర పాఠశాలలో తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ, విద్యాధికారి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శివరాజన్, కిష్టాపూర్ ఉపాధ్యాయులు ప్రకాష్ బానావత్, ఫిజికల్ డైరెక్టర్లు యాకూబ్, సాగర్, కాంతయ్య, చరిష్మా, వివిధ పాఠశాలల నుంచి పీటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం పడ్తనపల్లిలోని రాంపూర్ శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయంలో బుధవారం మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను తహసీల్దార్ శ్రీనివాసరావుదేశ్‌పాండే ప్రారంభించారు. అధికారులకు, క్రీడా పోటీల నిర్వాహకులకు మధ్య సమన్వయం లోపించడంతో పోటీలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. దీంతో క్రీడాకారులు అసహనానికి గురయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో ఉమర్ షరీఫ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట రవి తదితరులు పాల్గొన్నారు.

జైపూర్: మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులంలో బుధవారం మండల స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో సీఎం కప్–2024మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించగా తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రీధర్, ఎంపీవో శ్రీపతిబాపురావు, ఎంపీఈవో శ్రీనివాస్, గురుకులం ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు ఉదయ్‌కుమార్, సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీఎం కప్ క్రీడలు

నస్పూర్: పట్టణ పరిధిలోని న్యూ నాగార్జునా కాలనీ ప్రాణహిత స్టేడియంలో సీఎం కప్ పట్టణ స్థాయి క్రీడలు రెండో రోజు కొనసాగాయి. బుధవారం ఖో ఖో, వాలీబాల్, లాంగ్‌జంప్, 60, 100, 600, 800, 1500మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. 'భోజన సదుపాయం లేక నీరసించిన విద్యార్థులు' అని మంగళవారం 'సాక్షి'లో వచ్చిన కథనానికి స్పందించిన స్థానిక ట్రస్మా నాయకులు బుధవారం సుమారు 250మంది విద్యార్థులకు భోజన సదుపాయం ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రపాణి, పట్టణ అధ్యక్షుడు మైదం రామకృష్ణ, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్, దిల్లా గౌరవ అధ్యక్షుడు బత్తిని దేవన్న, పట్టణ ఉపాధ్యక్షుడు ఊట్ల సత్యనారాయణ, కోశాధికారి అంబాల రాజ్‌కుమార్, పీఈటీలు విఠల్, జ్యోతి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీఎం కప్ పోటీలు

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలుర కళాశాలలో గురువారం నుంచి సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సరోజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భీమిని: కన్నెపల్లి, భీమిని మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సీఎం పోటీలు జరుగనున్నట్లు ఎంపీడీవోలు శంకర్, గంగామోహన్ తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు, యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కాసిపేట: మండల కేంద్రంలోని కాసిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సత్యనారాయణసింగ్ బుధవారం తెలిపారు.


జన్నారం: బెలూన్‌లు ఎగిరేసి పోటీలు ప్రారంభిస్తున్న అధికారులు


రాంపూర్ ఆవాస విద్యాలయంలో వాలీబాల్ ఆడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


నస్పూర్: కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

క్లుప్తంగా

మత్తుకు దూరంగా ఉండాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై, నాయకులు

జన్నారం: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాలను సాధించడం కోసం కష్టపడాలని జన్నారం రెండో ఎస్సై తానాజీ అన్నారు. యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి బుధవారం ఎస్సై మత్తు పదార్థాల వ్యతిరేక పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, రాజ్ కుమార్, ప్రణయ్, మణిసాగర్, అక్షయ్, అంజు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల నిరసన


వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

చెన్నూర్‌రూరల్: హైదరాబాద్‌లోని జల్‌పల్లిలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుపై సినీనటుడు మోహన్‌బాబు చేసిన దాడిని ఖండిస్తూ చెన్నూర్ ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి బుధవారం స్థానిక అంబేద్కర్ చౌక్‌లో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో, తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బఫర్ జోన్‌లోని నిర్మాణాలు తొలగించాలి


మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరుమందమర్రికి వెళ్లే మార్గంలో ఉన్నటువంటి ఊరచెరువు బఫర్ జోన్‌లోని నిర్మాణాలను వెంటనే గుర్తించి తొలగించాలని చెన్నూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నయీం డిమాండ్ చేశారు. తహసీల్దార్ సతీష్‌కుమార్, మున్సిపల్, ఇరిగేషన్ ఆఫీస్‌ల్లో బుధవారం వినతిపత్రాలు అందించారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత


అవగాహన కల్పిస్తున్న అటవీశాఖ సిబ్బంది

వేమనపల్లి: వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని డిప్యూటీ రేంజ్ అధికారి రూపేష్ తెలిపారు. మండల కేంద్రంతో పాటు సుంపుటం, ముక్కిడిగూడం, జాజులపేట, కళ్లంపల్లి గ్రామాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. పులి సంచారం, వన్యప్రాణుల సంరక్షణ, అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారి బేగ్, ఎఫ్‌బీవో సఫియాబేగం, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీల తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న డీపీవో

కాసిపేట: మండలంలోని కోమటిచేను, కోనూర్, కొండపూర్, దేవాపూర్ గ్రామపంచాయతీలను జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. డంపింగ్‌యార్డును పరిశీలించి ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తూ తడిచెత్తతో వర్మీకంపోస్టు తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల ఆఖరు వరకు ఇంటిపన్నులు వందశాతం వసూలు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. రికార్డులు తనిఖీ చేశారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి షేక్ సబ్దర్ అలీ, కార్యదర్శులు పాల్గొన్నారు.

'ఆరోపణలు సరికాదు'

తాండూర్: ఆదివాసీ కొలవార్ తెగను ఎస్టీలు కాదని కొలాం సంఘం నాయకులు దుష్ప్రచారం చేయడం అర్థరహితమని ఆదివాసీ కొలవార్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండిగ రవీందర్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం కొలవార్ కుల సంఘం నాయకులతో కలిసి మాట్లాడరు. ఆదివాసీ కొలవార్ తెగ రాజ్యాంగ బద్ధంగా 1950నుంచి నేటి వరకు ఎస్టీ జాబితాలోనే ఎస్టీ హోదాలోనే కొనసాగుతోందన్నారు. కొలవార్ అభివృద్ధి కోసం సంఘం నాయకులు సమష్టిగా పోరాటం చేయాలన్నారు. సమావేశంలో కిష్టంపేట మాజీ సర్పంచ్ గడ్డం మణికుమార్, ఆదివాసీ కొలవార్ సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి యాపల సమ్మయ్య, ఉపాధ్యక్షుడు ఊరడి మహేష్ పాల్గొన్నారు.

బాధితులకు నమ్మకం కల్పించాలి

- ఏసీపీ వెంకటేశ్వర్లు


ఏసీపీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఐ, ఎస్సైలు

శ్రీరాంపూర్: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు ఇక్కడ న్యాయం జరుగుతుంది అనే నమ్మకాన్ని కల్పించాలని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఆయన శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ వేణు చందర్, ఎస్సైలు సంతోశ్, లక్ష్మీప్రసన్న ఆయనకు గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఏసీపీ మాట్లాడుతూ.. ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. బాధిత మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజన్స్‌తో మర్యాదగా మెలుగాలన్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహించాలన్నారు. అసాంఘిక శక్తుల ఆటకట్టించాలన్నారు. 100డయల్‌కు వచ్చిన కాల్స్‌పై బ్లూ కోట్స్ సిబ్బంది తక్షణమే స్పందించాలన్నారు. ఏరియాల్లో గంజాయి, గుడుంబా వంటి వాటిపై నిరంతరం నిఘా పెట్టాలన్నారు. అనంతరం స్టేషన్‌లో రికార్డులు, పరిసరాలను పరిశీలించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- పోలీసు కళాకారుల ఆటపాటలతో అవగాహన
- బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్


అవగాహన కల్పిస్తున్న సీఐ అఫ్జలొద్దీన్

నెన్నెల: సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బెల్లంపల్లిరూరల్ సీఐ అఫ్జలొద్దీన్ అన్నారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు బుధవారం మన్నెగూడం గ్రామంలో పోలీసు కళాకారులతో ఆటపాటలు నాటకాల రూపంలో ప్రజలకు కళ్లకు కట్టే విధంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారన్నారు. మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. సాంఘిక దురాచారాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, హత్యలు, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు సమాజాన్ని పీడిస్తున్న గంజాయి, గుడుంబా, జూదం లాంటి చెడు వ్యసనాల గురించి సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రజలకు కళాకారులు అవగాహన కల్పించారు. నూతన చట్టాలతో గ్రామీణులను చైతన్యపరుస్తూ షీటీమ్, డయల్ 100, అభయ యాప్‌ల గురించి వివరించారు. కార్యక్రమంలో నెన్నెల ఎస్సై ప్రసాద్, పోలీసులు సుమన్, కృష్ణ, కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజోత్సవం


పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు


భీమిని: నృత్యం చేస్తున్న అయ్యప్పస్వాములు

తాండూర్: శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజోత్సవ కార్యక్రమం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ఈ పడిపూజోత్సవ కార్యక్రమానికి అయ్యప్ప మాలదారులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రెబ్బెనకు చెందిన గురుస్వామి సూర్య భాస్కర శర్మ వేదమంత్రోచ్ఛరణల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి శరణుఘోషతో ఈ ప్రాంతమంతా మారుమోగింది.

భీమిని: మండలంలోని మల్లీడి గ్రామంలో బుధవారం ఇందూరి నాగేష్, సుజాత దంపతులు అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అయ్యప్ప నామస్మరణ చేస్తూ నృత్యం చేశారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని ధర్నా



ధర్నా చేస్తున్న విద్యార్థులు

జన్నారం: నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ పోరు బాటు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జన్నారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జన్నారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నవతరం స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్‌ప్రసాద్, ఎన్ఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి


మాట్లాడుతున్న సీఐ శశిధర్‌రెడ్డి

కాసిపేట: గ్రామాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అని మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్కేపల్లిలో బుధవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్కిల్‌లోని ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వాహనాల పత్రాలు సక్రమంగా లేని 43బైక్‌లు, 3ఆటోలు సీజ్ చేశారు. రెండు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు


యజ్ఞంలో పాల్గొన్న దంపతులు

జన్నారం: మండలంలోని రోటిగూడ గీతామాత ఆలయంలో గీతా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీహరి మౌనస్వామి ఆధ్వర్యంలో హోమం కాల్చారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ శంకరయ్య, గ్రామ పెద్దలు మల్క లక్ష్మణ్, అంజగౌడ్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఆర్కే 6 కాలనీలోని గీతా ప్రశాంతి నిలయంలో బుధవారం గీతా జయంతి పురస్కరించుకొని ఆలయం వద్ద 18 హోమ కుండాలచే గీతా హవన యజ్ఞాన్ని నిర్వహించారు. శ్రీమద్ భగవద్గీత సత్సంగం అధ్యక్షుడు దాసరి రాజేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం కృష్ణభగవాన్‌కి అభిషేకం, లలిత సహస్రనామాలు, విష్ణు సహస్రనామ పారాయణం, గీతా పారాయణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సత్సంగం కమిటీ కన్వీనర్ డీడీ ప్రసాద్, కార్యదర్శులు వేముల రాజమౌళి, రాంబాబు, ఆర్ మల్లేష్, లక్ష్మీనారాయణ, తిరుపతి, రాజేశ్వరి, స్వర్ణకుమారి, అరుణకుమారి పాల్గొన్నారు.

మంచిర్యాలఅర్బన్: స్థానిక భగవద్గీత అధ్యయన మండలి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన గీతాజయంతి ఉత్సవాలు బుధవారం ముగిశాయి. భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎల్‌వీ గంగాధరశాస్త్రీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతీ తల్లీ, తండ్రి, పిల్లలకు భగవద్గీత చిన్నప్పటి నుంచి నేర్పిస్తే ఎంతో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటారన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్యాంసుందర్‌రావు, సత్యనారాయణ, హరీష్, చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణ, సుగుణాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్, ఆంజనేయులు, సత్యం తదితరులు పాల్గొన్నారు.


రక్షణకే తొలిప్రాధాన్యత ఇవ్వాలి

- ఐకే1ఏ గనిపై పక్షోత్సవాల్లో జీఎం సూర్యనారాయణ


ఐకే1ఏ గనిపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

జైపూర్: రక్షణకే తొలి ప్రాదాన్యత ఇవ్వాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని శ్రీరాంపూర్ జీఎం ఎల్‌వీ.సూర్యనారాయణ, రక్షణ పక్షోత్సవాల తనిఖీ కమిటీ కన్వీనర్, కార్పొరేట్ జనరల్ మేనేజర్(ఆర్అండ్‌డీ)ఎన్.నారాయణరావు తెలిపారు. మండలంలోని ఇందారం ఐకే1ఏ గనిపై వార్షిక రక్షణ పక్షోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ బాజీసైదా, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు, ప్రాజెక్టు అధికారి ఏవీరెడ్డి, గని మేనేజర్ నాగన్న, ప్రాజెక్టు ఇంజనీర్ కెవీ.కృష్ణారావు, రక్షణాధికారి సతీశ్, తనిఖీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాసిపేట గనిని సందర్శించిన మల్టీ డిపార్టుమెంట్ టీం


కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

కాసిపేట: మందమర్రి ఏరియా కాసిపేట 1ఇంక్‌లైన్ గనిని బుధవారం మల్టీ డిపార్టుమెంటల్ టీం సందర్శించి రెండు షిఫ్టులలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటు జీఎం విజయ్‌ప్రసాద్, డీజీఎం ఈఅండ్ఎం వెంకటరమణ కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను, సాధించిన ప్రగతిని, భూగర్భ, ఓపెన్‌కాస్టు గనులలో యంత్రాల వినియోగం, సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమం, ఫైనాన్స్ విషయాలను చర్చించారు. కార్యక్రమంలో బృందం సభ్యులు డీజీఎం ఆర్‌పీఎస్ ఆర్‌కె ప్రసాద్, డీజీఎం ఐఈడీ ఎండీ రాజన్న, డీవైపీఎం ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

■ బొగ్గుబాయి వార్తలు

సంస్థ అభివృద్ధికి పాటుపడాలి

శ్రీరాంపూర్: ఉద్యోగులందరూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని శ్రీరాంపూర్ జీఎం ఎల్వీ సూర్యనారాయణ తెలిపారు. శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో బుధవారం ఆధునీకరించిన లా డిపార్టుమెంట్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి ఉన్నారు.

ప్రతీ ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలి

కాసిపేట: సింగరేణిలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి రక్షణలో భాగస్వాములు కావాలని రక్షణ కమిటీ కన్వీనర్, జీఎం(ఐఅండ్‌పీఎం) బి.శ్రీనివాసరావు, ఏరియా జీఎం దేవేందర్ తెలిపారు. మందమర్రి ఏరియా కాసిపేట 2ఇంక్లైన్ గనిని బుధవారం రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా రక్షణ కమిటీ గనిని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి సత్యనారాయణ, జీఎం సేఫ్టీ బెల్లంపల్లి రీజియన్ రఘుకుమార్, కేకే గ్రూప్ ఏజెంట్ వి.రామదాసు, డీవైజీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలి



బెల్లంపల్లి: జర్నలిస్టులపై దాడికి పాల్పడిన సినీనటుడు మంచు మోహన్‌బాబుపై వెంటనే చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పులియాల రాజు డిమాండ్ చేశారు. ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బెల్లంపల్లి ఏసీపీ ఎ.రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అందుబాటులో వరి విత్తనాలు

దండేపల్లి: యాసంగి పంట సాగుకు గానూ కూనారం 1638 రకం వరి విత్తనాలను మండల రైతులకు అందుబాటులో ఉంచినట్లు ఏవో అంజిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయితీపై అందించే విత్తనాలు అవసరం ఉన్న రైతులు ఆధార్ కార్డు, పట్టాపాస్‌బుక్ జిరాక్సుతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు.

సీపీఐలో చేరిక

చెన్నూర్‌రూరల్: మండలంలోని నాగాపూర్ మాజీ సర్పంచ్ నారాయణ బుధవారం సీపీఐలో చేరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యుడు రేగుంట చంద్రశేఖర్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

ఆశ్రమ పాఠశాల సందర్శన

కాసిపేట: మండలంలోని మల్కేపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం బీజేపీ మండలాధ్యక్షుడు సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సందర్శించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు పెద్దపల్లి శంకర్, నాయకులు పడగల మహేందర్, తిరుపతి, కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

భూమిపూజ

లక్సెట్టిపేట: మండలంలోని జెండావెంకటాపూర్, కొమ్ముగూడెం, మిట్టపల్లి, చందారం గ్రామాల్లో వర్మీ కంపోస్టు షెడ్‌ల నిర్మాణానికి ఎంపీడీవో సరోజ బుధవారం భూమిపూజ చేశారు. వర్మీకంపోస్టు ఏర్పాటు, వాటి ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

బెల్లంపల్లి: మున్సిపాలిటీ పరిధి 34వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జె.శ్వేత బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చిట్యాల మధు, బస్తీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: మండలంలోని లంబడిపల్లిలో కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు.